కర్నూలు | నంద్యాల
వార్త
25 నవంబర్ , 2024 సోమవారం పేజీలు 4

## అనాథకు ఆశ్రయం కల్పించిన.. మున్సిపల్ కమిషనర్

: కమిషనర్ బేబి ఔదార్యం పట్ల హర్షం..



నందికొట్కూరుటౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త : అందరూ చూస్తూనే ఉంటారు.. అయ్యో పాపం అంటారు.. వివరాలు అడుగుతారు.. కొందరి మధ్యన ఆమె జీవితం చర్చకు ఉపయోగపడుతుంది. అంతేగానీ అడుగు ముందుకు వేసి ఆదుకునే ఔదార్యం అందరికీ రాదు. మాటల వరకే కొందరు పరిమితమవుతారు. సాయిబాబపేటలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో రహదారిపై ఉన్న వృద్ధురాలిని ఒక్కసారి చూడగానే కలత చెందిన మున్సిపల్ కమిషనర్ బేబి ఆమెకు ఆశ్రయం కల్పించాలనే సంకల్పానికి శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా వెనువెంటనే ఆమెను ఆదుకునే ప్రయత్నంలో పనులు కూడా ప్రారంభించింది. ముఖ్యంగా ఆమెకు ఎవరూ లేరు, అనాథ వృద్ధురాలు అని గుర్తించింది. వెంటనే తమ సిబ్బందిచే ఆమెకు తాత్కాలికంగా నీడపాటు ఉండేందుకు గుడిసె ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సహాయం కొందరికి చిన్నదే కావచ్చు. కానీ ఆ అనాథకు మాత్రం ఎంతో ఉపయోగ పడుతుంది. మతిస్థిమితం కూడా సరిగా లేని అనాథ వృద్ధురాలు లక్ష్మమ్మ చాలా రోజులుగా చలికి తట్టుకోలేక ఇబ్బందులు పడేదని, అలాంటి వృద్ధురాలికి ఒక గుడిసె ఏర్పాటు చేసిన కమిషనర్ బేబీకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.




## రోడ్ల మరమ్మతు పనులను.. పరిశీలించిన మంత్రి బీసీ

బనగానపల్లెరూరల్, నవంబర్24, ప్రభాతవార్త: బనగానపల్లె మండల పరిధిలోని గులాంనబీపేట గ్రామ సమీపంలో జరుగుతున్న గుంతల రోడ్డు మరమ్మతుల పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్ల మరమ్మతు పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా పకడ్బందీగా గుంతలను పూడ్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల వేళల్లో మార్పు.. మానసిక క్షోభకు కూర్పు..!

- గ్రామీణ విద్యార్థులకు ప్రయాణం తీవ్ర సమస్య..
- బడి వేళల మార్పును వ్యతిరేకిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు..
- సమయం మార్పు సమస్యే అంటున్న మేధావులు..
- ప్రభుత్వం పునరాలోచన చేయాల్సి ఉంది..
- పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో 26 పాఠశాలలు ఎంపిక..



"రాష్ట్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలు, ప్లస్ టూ కళాశాలల్లో సమయ మార్పును చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ప్రస్తుతం జిల్లాలో 26 పాఠశాలలను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు కింద పని వేళలను అమలు చేసేలా చర్యలు తీసుకుంది.. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు,కార్మికులనుగా విద్యార్థులను చేయడమే అవుతోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది..చిట్టి బుర్రల్లో పరిమితమైన జ్ఞానం ఉంటేఇలా ఎక్కువ సేపు కూర్చోపెట్టి బలవంతంగా విద్యను అందించడంతో వారు మానసిక క్షోభకు గురి అయ్యే ప్రమాదముందని విద్యావేత్తలు చర్చించు కుంటున్నారు.. ఈ బడి వేళలు మార్పు చేయడం వల్ల బలవంతంగా విద్యను రుద్దడంతో ఉపయోగం లేదనే విషయాన్ని ప్రభుత్వంగుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు"..

కోసిగి, నవంబరు 24, ప్రభాతవార్త
సాధారణంగా విద్య అనేది ఆహ్లాదభరితంగా, ఉత్సాహవంతమైన పరిస్థితుల్లో అభ్యసించడం వల్ల విద్య విద్యార్థులకు బాగా బోధపడి, భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకునేం దుకు అవకాశం ఉంటుందని మానసిక నిపుణులు తెలుపుతున్నారు..ఏపి వ్యాపంగా ప్రభుత్వం విద్యా సంస్థలను ప్రధానంగా హైస్కూల్‌తో పాటు ప్లస్ టూ స్కూళ్లను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం5 గంటల వరకు నిర్వహించే దిశగా ప్రణాళికను సిద్ధం చేసి ఇందుకు అనుగుణంగా తొలుత నెల్లూరు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుకింద తీసుకుని, ఆ తరువాత ప్రతి మండలంలోని ఒక హైస్కూల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకుతరగతులు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది.. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాలో 26 హైస్కూళ్లను ఎంపిక చేసి ఈ వేళలమార్పును కొనసాగేలా విద్యాధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. దీంతో ఈ నెల 22వ తేది నుండి 29వ తేది వరకు ఈ సమయపాలన కొనసాగించి పూర్తి సమాచారాన్ని సేకరించి పని వేళల మార్పుకు సంబందించి విధి విదానాల నివేధికను అందించే విధంగాఈ చర్యలు తీసుకుంది..ఈ నేపథ్యంలో ఈ నెల 30వ తేది నాటికి తుది నివేధికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది.. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను సాధ్యమైనంత వరకు విద్యార్థులకు దగ్గర చేసి, తద్వారా విద్యా ప్రమాణాలు పెంచాలనిఆలోచన కొద్ది ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రచారం సాగిస్తున్నది..

**బడి పని గంటలు..విద్యార్థులకు అంతుచిక్కని తంటాలు:**

వాస్తవానికి బడి పని గంటలు పెంచడం వల్ల ఇటు విద్యార్థులకు అటు ఉపాధ్యాయులకు, వీరికి తోడు తల్లిదండ్రులకు సమస్యగా మారింది..అంతేకాక పోలీసులకు కూడా తలనొప్పిగా మారే అవకాశం ఉందనేది మేధావి వర్గం చెబుతోంది.. ముఖ్యంగా ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యారు ్థలు హైస్కూల్లో గడపాల్సి వస్తుంది.. అనగా సుమారు 8 గంటల పాటు ఉండాల్సి ఉంటుంది.. సాధారణంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి గానీ, కార్మికులు గానీ ఒక సంస్థలో పనిచేసేటప్పుడు 8 గంటల పని విధానం అమలు జరుగుతోంది.. అదే విధంగా విద్యార్థులకు ఈ పనివేళలను ఆపాదిస్తే వారు కూడా కార్మికులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వంభావిస్తోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.. ఇది ఎంత మాత్రం సమంజసంగా లేదని చెబుతున్నారు.. ఈ పనివేళలు ఉపాధ్యాయులకు తప్పదు కాబట్టి ఎటు 5 గంటల వరకైనా ఉన్నా పెద్దగా సమస్య ఉండక పోవచ్చు..అయితే మానసికంగా వారికి కూడా సమస్య.. కానీ విద్యార్థులకు సమస్యగా ఉందనేది అందరూ గుర్తించాలి.. ఇటీవల కాలంలో చిన్నారులు, విద్యార్థులపైజరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు ఇటు విద్యార్థులను, అటు తల్లిదండ్రులను, పోలీసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. హైస్కూల్లో పని గంటలు పెంచడం వల్ల సాయంత్రం 5 గంటల తరువాత కనీసం 5 నిమిషాల నుంచి 10నిమిషాలు హైస్కూల్‌లోనే గడిచిపోతుంది..మరో 15 నుంచి 30 నిమిషాలు తక్కువ కాకుండా విద్యార్థులు ఇళ్లకు చేరుకోవడానికి సమయం పడుతుంది.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హైస్కూల్లో తక్కువలో తక్కువ 10 కిలోమీటర్లకు దూరంలోనే వారు వెళ్లాల్సిన ఊర్లు ఉంటున్నాయి.. అలా ఆలస్యంగా ఇలు ్ల చేరుకోవాలంటే బిక్కుబిక్కుమంటూ ...

• వివరాలు 2లో

## రూ 5కోట్లు ఐపి పెట్టిన.. మొక్క జొన్నల వ్యాపారి పరార్..!?

నంద్యాల, నంవబరు 24,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల జిల్లాలో రైతులను మోసము చేసే ప్రక్రియ ఏటా పంట కోత కొనుగోలు చేసే సమయంఒల జరుగుతునే ఉంది.లక్షలు పెటుబడి పెట్టి అరుగాలాలు శ్రమంచి ప ంటలు పండించే రైతులకు ఏటా వ్యాపారుల బెడద తప్పడము లేదు గొర్రె కసాయి వానిని నమ్మినట్లుగా రైతులు దాన్యము అమ్ముకోవడానికి వ్యాపారులను అశ్రయించక తప్పడము లేదు.దీనితో వారు రైతుల దాన్యం ఎత్తుకెల్లి ఐపి పేరుతో వారిని నటేట ముంచుతున్న వైనము ఏటా జరుగుతునే ఉంది. అలాంటిదే ఈ ఏడాది మొక్క జొన్న రైతులను వ్యాపారి నిమ్మించి రూ 5కోట్లతో పరారకరు అయాన్యడు నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని కొరటమద్ది గ్రామానిక చెందిన ఒక వ్యాపారి రైతులను నమ్మించి అళ్లగడ్డ నియోజక వర్గంలోని రుద్రవరము మండలంలోని పలుగ్రామాలోని రైతుల వద్ద మొక్క జొన్న విత్తనాలను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించక ఉడాయించినట్టు సమాచారం 25 రోజులు గడుస్తున్న వ్యాపారి కనిపించకపోన్ పని చేయకపోవడముతో రైతులు మోసపోయామని గ్రహించారు.అప్పులు చేసి పంట పండించిన రైతులను వ్యాపారి మోసం చేయడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరముగా మారింది.

## ఓటరుగా నమోదుకండి.. భవితను నిర్ణయించుకోండి

- నగరపాలక కమిషనర్



కర్నూలు మున్సిపల్, నవంబర్ 24, ప్రభాతవార్తః ఓటరుగా నమోదు కావడం ఎంత ముఖ్యమో దానిని బాధ్యతగా సద్వినియోగం చేసుకోవడం అంతే ముఖ్యమని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. స్పెషల్ సమ్మర రివిజన్ 2025లో భాగంగా ఆదివారం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద నున్న శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్, సెయింట్ అన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్, జోహరాపురం మున్సిపల్ స్కూల్స్‌లో ప్రత్యేక ఓటరునమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

## డివైడర్‌ను డీ కొట్టిన కారు ఇద్దరువ్యక్తిలు మృతి



నంద్యాల, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల జిల్లా గోవిందపల్లె మెట్ట వద్ద జాతీయ రమదారిలో కారు పంచరు కావడంతో డివైడర్‌ను డీకొట్టము జరిగింది.దీనితో కారు డ్రైవింగ్ చే వ్యక్తిఖాదరు షేక్ ఖాదరు(30) ,రిడైండ్ ఐఏయస్ అదికారి చంద్రఖ్రరు (67) అక్కడిక్కడే మృాతి చెందారు . అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలెఉ అయ్యాయి . అదివారము రాత్రి నంద్యాల నుండి శిరువెళ్లకు వెళ్లుతున్న వ్యక్తి కారు పంచరు అయి అవతల వెల్లుతున్న మరో కారును డాకొట్టము జరిగింది. అందులో ఉన్న ఉన్న రిటైెండడ అదికారి చంద్రశేఖరు, కారు నడునతున్న షేక్ శాదరమృతి చెందారు మగ్గురికి తీంరవ గాయాలు కావడమతో వారిని నంద్యాల ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మృతుడి సమాచారము కోసం పోలీసులు విచారణ చేపట్టారు.వివరాలు తెలియాల్సి ఉంది.

## బెల్ట్ షాపులకూ.. ప్రోత్సాహమేనా..!?

- ఉమ్మడి జిల్లాలో బెల్ట్ షాపుల జోరు
- లైసెన్స్ దుకాణాల కన్నా అధికంగా సేల్స్
- కొందరు నాయకుల అండదండలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- నామ మాత్రం కేసులతో ఎన్ఫోర్స్మెంట్





టిడిపి ప్రభుత్వం అమలు చేస్తున్న.. కొత్త మద్యం పాలసీలో బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపాలని చెబుతున్నారు... అది కేవలం పాలసీ వరకే కానీ ప్రాక్టికల్ గా మాత్రం బెల్ట్ షాపులకి అత్యధిక ప్రోత్సాహం ఉన్నట్లు క్షేత్రస్థాయిలో తెలుస్తోంది... లైసెన్స్ షాపులకు మించి బెల్ట్ షాపులు సేల్స్ చేస్తున్నట్లు చర్చ... పాలసీకి వ్యతిరేకంగా కొందరు నాయకులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుండగా... అందుకు కొందరు అధికారుల సైతం ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానాలు... ఇక అరికట్టాల్సిన ఎన్ఫోర్స్మెంట్ మాత్రం నామమాత్రపు కేసులు రికార్డు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇందులో మతలబు ఏమిటి...

కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త : ఉమ్మడి కర్నూలు జిల్లాలో మద్యం వ్యాపారం చాలా జోరుగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పద్యం పాలసీ మేరకు గత నెల 16వ తేదీ నుంచి లైసెన్స్ మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. అందులో కొందరు తెలుగు తమ్ముళ్లు తమకు మద్యం దుకాణాలు దక్కలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే తర్వాతి పరిణామాలలో నాయకుల అండదండలతో మద్యం వ్యాపారం దాదాపుగా సిండికేట్ గా మారింది. సిండికేట్ గా మారి జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా ప్రతిషాపు నుంచి బెల్ట్ షాపుకు మద్యం సరఫరా అయ్యే విధంగా సిండికేట్ పాలసీ నడుస్తుందంటూ చర్చ జరుగుతుంది. అందుకు కారణం ప్రభుత్వం పాలసీ మేరకు ప్రభుత్వానికి దుకాణదారుడు చెల్లించాల్సిన ఫీజు ఒకటి కాగా, ప్రభుత్వం ఇచ్చే కమిషన్ మరొకటి గా చర్చ జరుగుతోంది. ప్రభుత్వానికి చెల్లించే ఫీజు ప్రభుత్వం ఇచ్చే కమిషన్ల వలన పెద్దగా ఆదాయం లేదని వ్యాపారులు వాపోతున్నారు . దీంతో అమ్మకాలు పెంచితే ఆదాయం పెరుగుతుందన్న సాధారణ అర్థశాస్త్ర సూత్రాన్ని బాగా వంట పట్టించుకోని అమ్మకాలు పెంచేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పాలసీ మేరకు ఆ షాప్ పరిధిలోనే అమ్మకాలు జరగాలి. షాపు పరిధిలో అమ్మకాలు చేసుకుంటే ఆదాయం వస్తుందో రాదో అన్నా అనుమానాలు కూడా ఉన్నాయి. అందుకే షాపు పరిధిని దాటి వ్యాపారం విస్తరించేలా చేస్తున్నారు. అదే బెల్ట్ వ్యాపారం. బెల్ట్ షాపులు కూడా నాయకుల ఆధ్వర్యంలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల సదరు బెల్ట్ షాపులో కూడా పోటీ వచ్చింది . దీంతో బెల్ట్ షాపు పెట్టుకునేందుకు గుడ్ విల్ మొత్తాలు కూడా పెరిగాయి. మొత్తం మీద నాయకుల కనుసన్నలలో గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు పుష్కలంగా ఏర్పాటయ్యా యి. షాపులలో అన్ని రకాల బ్రాండ్లు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. ఆ బెల్ట్ షాపులలో అమ్మే స్టాకు మాత్రం సిండికేట్ లో ఉన్న అన్ని దుకాణంల నుంచి వస్తున్నట్లుంది. అమ్మకాలు పెరిగితే ఆదాయం వస్తుందన్నది వ్యాపారి లక్ష్యం... వ్యాపారం విస్తృతపరిస్తే కమిషన్లు పెరుగుతాయనేది సిండికేట్ లక్ష్యం.. దీంతో నాయకులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. పర్యవసానంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో బెల్ట్ షాప్ లో వ్యాపారం మూడు ఫుల్ లు.. ఆరు ఆఫ్ లు అన్న చందంగా కలకళలాడుతుంది. ఎక్సైజ్ పాలసీ మేరకు అరికట్టాల్సిన అధికారుల సైతం బెల్ట్ షాపులకు ప్రోత్సాహం అందిస్తున్నారా అనే అనుమానాలు కూడా కలుగుతున్నాయి. లైసెన్స్ షాపులో అమ్మితే ఏంటి.. బెల్ట్ షాప్ లో అమ్మితే ఏంటి... ఆదాయం మాత్రం ప్రభుత్వానికే కదా అన్న చిన్న లాజిక్ మాటలు మాట్లాడుతూ.... అధికారులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ అమ్మిన ఆదాయం ప్రభుత్వానికే కదా అనే అధికారుల లాజిక్ సరైనది అయితే... ఇక ఈ షాపులు ఎందుకు ఏకంగా సచివాలయాల్లోనే అమ్మొచ్చు కదా అనే ప్రశ్న వినిపిస్తోంది. ప్రభుత్వము... ప్రభుత్వానికి ఒక పాలసీ.. పాలసీలో కొన్ని నిబంధనలు.. నిబంధనలు అమలు చేసేందుకు అధికారులు... అధికారులు పనిచేసేందుకు వసతులు... ఉంటాయని పాలసీ మేరకే పని చేయాలని కొందరు అధికారులు మరచినట్లు ప్రజాసంఘాల నాయకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఉమ్మడి కర్నూలు జిల్లాలో బెల్ట్ షాపుల విషయంలో అధికారులు మాత్రం నామమాత్రంగానే పనిచేస్తున్నారని చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఎక్సైజ్ కమిషనర్ ఆధ్వర్యంలో మూడు ఎన్ఫోర్స్మెంట్ టీములు ఉండగా.. రెండు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ ల పరిధిలో ఒకో ఎన్ఫోర్స్మెంట్ పనిచేస్తుంది. ఇప్పటివరకు బెల్ట్ పై దృష్టి సారించిన దాఖలాలు నామమాత్రంగానే ఉన్నాయి. బెల్ట్ షాప్ లపై నమోదు చేసిన కేసుల వివరాలు పరిశీలిస్తే...

• వివరాలు 2లో

## అభివృద్ధిని నీడలా వెంటాడుతున్న.. అవినీతి..!

- వెక్కిరిస్తున్న నాణ్యత....
- జిల్లా కలెక్టర్ హెచ్చరికలు పనిచేస్తాయా...?



ప్రతియేడాది వచ్చే సంక్రాంతి సంబరాలు షరా మామూలే.... కానీ యేడాది రాబోయే సంక్రాంతి పండగకు ఒక ప్రత్యేకత ఉంది. అది ఏమంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్భానుసారంగా పలుచోట్ల సంక్రాంతి పండగకల్లా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల గుంతలు పూడ్చివేయడం జరుగుతుందని ప్రకటించడం, అదేవిధంగా మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల్లో వీధుల్లో సీసీ రోడ్లు వేయడం, ఇలా ఇంకా బయట రహదారుల పనులు మొదలయ్యాయి. సీఎం, ఉప ముఖ్యమంత్రిల మాట ప్రకారం పనులు కూడా మొదలయ్యాయి. కాగా ఇక్కడే అసలు సమస్య మొదలయ్యింది. లేదంటే జరుగతున్న అభివృద్ధి పనులను అవినీతి నీడలా వెంటాడడం, అదేవిధంగా మరోవైపు పనులను నాణ్యత వెక్కిరిస్తుంది.



మిడుతూరు, నవంబర్24, ప్రభాతవార్త; మిడుతూరు మండలానికి సీసీ రోడ్ల నిర్మాణానికి రెండు కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయి. కాగా కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సీసీ రోడ్లు వేసిన రెండు రోజులకు, క్యూరింగ్ పనులు మొదలుపెట్టి పెట్టకముందే సీసీ రోడ్డుపై కొన్నిచోట్ల చీలికలు కనపడుతున్నాయి. ఇది నాణ్యత లోపమా లేక అధికారుల పర్యవేక్షన నిర్లక్ష్యమా మరి ఏమని గుర్తించాలి. పనుల్లో కొలతలు సక్రమంగా ఉన్న ఇసుక తన ప్రతాపం చూపుతోందా లేక మరి ఏమనుకోవాలి. నాణ్యతను పరిశీలిస్తాం, అవసరమైతే రికవరీ చేస్తామని సంబంధిత అధికారులు అంటున్న అధికారులు, పర్సంటేజీ కాంట్రాక్టర్లకు ఈ అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఏముంది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత రహదారుల పనుల సంబరాలు మొదలైనా నాణ్యతలేని ఇలాంటి పనులు అవసరమా అంటూ పలువురు అంటున్నారు. అలాగే గతంలో సీఎంగా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా క్వాలిటీ కంట్రోల్‌ను అదుపు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారి రాంసుందర్‌రెడ్డిని నియమించారు. ఆ అధికారి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పనులను పరిశీలించి అవసరమైతే రికవరీ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ అధికారి తనిఖీలతో రాష్ట్రవ్యాప్తంగా సంబంధించిన అధికారులు, కాంట్రాక్టర్లు అప్పట్లో బెంబేలెత్తిపోయారు. అదేవిధంగా ఇప్పుడు కూడా పనులు పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబునాయుడు గతంలోలాగే ఈ పనులు తనికీ కోసం ప్రత్యేక అధికారిని నియమించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. కాగా ఇటీవల జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లాల్లో జరుగుతున్న అభివద్ధి పనుల్లో ఎలాంటి నాణ్యత లోపించినా చర్యలు తీసుకుంటామని, నాణ్యతతో పనులు చేయాలని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి పనులపై ఇలా హెచ్చరించడం గతంలో ఎప్పుడూ జరగలేదని పలువురు అంటున్నారు. ఏదేమైనా గత ప్రభుత్వం సీసీ రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టకున్నా ఇప్పటి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతున్నా నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్ననరు. మరి భవిష్యత్‌లో ఎలాంటి తనికీలు ఉంటాయో వేచి చూద్దాం. ఈ విషయంపై పీఆర్ఏఈ ప్రతాపరెడ్డిని వివరణ కోరగా సీసీ రోడ్డు పనులు నాణ్యతతో చేపడుతున్నామని, పనులు జరిగే ప్రతిచోట ఒక ఇంజనీరింగ్ అధికారి పర్యవేక్షనలో పనులు చేస్తున్నామన్నారు.

# రాజావీధికి.. పూర్వ వైభోగంతో రహదారులు..!

: పట్టణానిని సుందరీకరణ అభివృద్ధి దిశగా అడుగులు

: ఆత్మకూరు పురపాలక సంఘంలో రూ.1.20కోట్లతో అభివృద్ధి

: కేజి రోడ్డు నుంచి పాతరహదారిపై 2కి.మీటర్ల వరకు విస్తీర్ణ పనులకు ప్రణాళిక

: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో అభివృద్ధి

**ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గంలో ముఖ్య పట్టణం అయిన పురపకాలక సంఘాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేసి ఇతర పట్టణాలతో సమానంగా నిలిచే విదంగా పాడుపడ్డా ఊరిని మళ్ళీ అభివృద్ధి చేసేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో పట్టణాన్ని కొత్త హంగులతో రూపురేఖలు మార్పూ చేసే దిశగా ప్రణాళికలన పురపాలక సంఘం అధికారులు సిద్దం చేశారు. త్వరలోనే జాతీయ రహదారి నుంచి రూ.1.20కోటిలతో పనులను త్వరలోనే ప్రారంభించేందుకు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం సిద్దమవుతుంది. రహధారుల విస్తర్ణ, డ్రైనేజి, నూతన్ సీసీ రోడ్లు, విద్యుత్ కాంతులో పట్టణాన్ని వెలుగులోకి తెచ్చి రాజవీదికి పూర్వవైభవం తెచ్చే విదంగా మరమ్మత్తుల పనులు ప్రారంభోత్సవాలపై ప్రత్యేక కథనం..**






**ఆత్మకూరు, నవంబర్24, ప్రభాతవార్త:** పూర్వంలో ఆత్మకూరు పట్టణం నడిబొడ్డున రాజావీది, గొల్లపేట, బ్రహ్మణవీది, తోటగేరి, తిక్కయ్యస్వామి దర్గా, నీలితోట్లవీది, కొత్తపేట మసీదు ఉంటూ ప్రజలు అత్యధికంగా ఈ ప్రాంతంలోనే బస్సులు, లారీలు ట్రాక్టర్లు ఇతర వాహనాలకు ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులు వెళ్లే సౌకర్యం ఈ రహదారులపైనే ఉండేది. పాత మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, గ్రంధాలయం ఎన్నో చరిత్ర ఉన్న వీదిగా రాజావీది అని ప్రజల్లో గుర్తింపు వచ్చింది. కాలం జరిగే కొద్ది రహదారులు మూసుకపోయి ఒక వాహనం వెళ్లిత మరో వాహనం ఎదురు వెళ్లే విదంగా కూడా లేకుండా ప్రభుత్వ రోడ్లను అక్రమించుకొని ఇరుకు రహదారులుగా ఉన్న పట్టణానికి మరో సహాయం పాతరోజులు గుర్తు చేస్తామంటూ ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆత్మకూరు పురపాలక సంఘం అభివృద్ధిపై దృష్టి సారించనున్నారు. జాతీయ రహదారి కేజిరోడ్డు పట్టణంలో పలు పురవీదులను ట్రాఫిక్ అంతరాయం ఇబ్బంది లేకుండా మున్సిపల్ అధికారులు ఇది వరకే పట్టణంను అభివృద్ధి చేసేందుకు ఉరకలు వేస్తున్నారు. ఈ నేపధ్యంలోనే భారత్ పెట్రోల్ బంకు నుంచి ఆర్‌టిసి బస్టాండ్ కేజిరోడ్డు మీదుగా తహశీల్దార్ కార్యాలయం, పాతబస్టాండ్, అప్పలరావువీది, తిక్కయ్యస్వామి దర్గా, గాందీపార్కు, రాజావీది, గొల్లపేట, అమ్మవారిశాల, కొత్తపేట కాలనీ మీదుగా దాదాపు 2.కిమీటర్ల వరకు రింగురోడ్డు వేసందుకు ప్రణాళిక సిద్దం చేశారు. రోడ్డుకు ఇరువైపుల అండర్ గ్రౌండ్ డ్రైనేజి, 7మీటర్ల పొడువున 23 అడుగుల రోడ్డు వెడల్పు విస్తిర్ణ పనులు త్వరలోనే చేపట్టనున్నారు. పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేయడమే శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయం... పురపాలక సంఘాన్ని ఇతర పట్టణాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎంచుకోని ఆత్మకూరు పురపాలక సంఘాన్ని సుందరీకరణంగా అభివృద్ధి చేయాలనే ఆశయంతో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట కోసం పురపాలక సంఘంలో త్వరలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కేజి రోడ్డు నుంచి రాజావీది మీదుగా రహదారుల విస్తీర్ణ పనులను చేపట్టనున్నారు. ప్రస్తుతం రూ.1.20కోటితో పనులను ప్రారంభించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. పట్టణ అభివృద్ధి కోసం కావాల్సిన నిధులు తీసుకోని వచ్చి పాతవడిన రాజావీదికి పూర్వవైభవం తీసుకోని వచ్చే విదంగా అభివృద్ధి చేయనున్నారు.



**మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ మాట్లాడుతూ...** ఎన్నో సంవత్సరాల క్రితం రాజావీది ఒక్కప్పుడు పట్టణాన్ని తలపించే విదంగా ఉండేదని గుర్తు చేశారు. అన్ని వ్యాపార లావదేవీలు ఈ వీదిలోనే జరిగేవని అన్నారు. కాలం మారుతున్న క్రమంలో ఊరు అభివృద్ధి చెంది రాజావీది ఇప్పుడు మరుగవడిందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో దాదాపు 2కి.మీటర్లతో రింగు రోడ్డు వేసేందుకు మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్దం చేశారని తెలిపారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభించి మరో సారి రాజావీదికి పూర్వవైభవం తీసుకోని వచ్చే విదంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్తున్నామని ఆత్మకూరు పురపాలక కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ తెలిపారు.



# విద్యుత్ అంతరాయంతో ఆగిపోయిన ఎత్తిపోతల నీటి విడుదల



**కొత్తపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు గ్రామంలో ఉన్న సంగమేశ్వర ఎత్తిపోతల పథకానికి శనివారం సాయంత్రం నుండి విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి విడుదల ఆగిపోయింది. కొంత మంది సేద్యం చేసి విత్తనాలు వేసుకునేందుకు నీరు పెడుతుండగా మరికొంత మంది బెట్టపోతున్న పంటలకు నీరు పెడుతున్నారు. సరైన సమయంలో నీటి విడుదలకు అంతరాయం వస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సరఫరా అగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడమే ధ్యేయం..!

:- వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య




**చిప్పగిరి, నవంబరు 24, ప్రభాతవార్త**

వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడమే వాల్మీకుల యొక్క ధ్యేయమని వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు జిల్లాలో వెంకటనాయుడు ఫంక్షన్ హాల్ నందు వాల్మీకి బోయ సంఘం ఆద్వర్యంలో కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ వనభోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య మాట్లాడుతూ వాల్మీకులు ఐక్యమత్యంతో ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వాల్మీకులంతా ఏకతాటిగా ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. వాల్మీకుల ఐక్యత ముఖ్య ధ్యేయమన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో వాల్మీకులను ఎస్‌టిలుగా ప్రభుత్వం గుర్తించిందని కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎస్‌టి జాబితాలో చేస్తామని హామీలు ఇస్తున్నారు కానీ ఎస్‌టిలుగా గుర్తించలేదన్నారు. ఎస్‌టి జాబితాలో వాల్మీకులను గుర్తించేంతవరకు విడతల వారిగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షిని, మండల కన్వీనర్ జూటూరు మారయ్యలను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించినట్లు చిప్పగిరిలో మండల కన్వీనర్ మారయ్య విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, ఆలూరు కోకన్వీనర్ వీరేష్, వాల్మీకి నాయకులు, వైసిపి నాయకలు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

**ఆదోని, నవంబరు 24, ప్రభాతవార్త**

12వ పిఆర్‌సిలో భాగంగా పిఆర్సి కమీషనర్‌ను నియమించి వెంటనే 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్‌టియు సీనియర్ నాయకులు వెంకోబ, రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ మెంబర్ మహదేవప్పలు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌టియు ఆదోని, కౌతాళం మండలాల మధ్యంతర వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక నేషనల్ ఇం.మీ స్కూల్ నందు జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 20వేల కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా కార్యదర్శి బి గోపాల్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి యం.సి సుంకన్నలు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్ రూల్స్ వెంటనే పరిష్కరించి అర్హత కలిగిన ఉపాధ్యాయులందరికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అలాగే ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ బాబు, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, రామాంజనేయులు, కౌతాళం మండల ఆర్థిక కార్యదర్శి ఖాదర్‌బాషా, మండల గౌరవ అధ్యక్షుడు రామ్మోహన్, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, కౌతాళం మండల నాయకులు ఆంజనేయ, లక్ష్మన్న, కాంతారావు, సీనియర్ నాయకులు ఈరన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్‌ను పునరుద్ధరించండి

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 24, ప్రభాతవార్త:** వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరించాలని వాల్మీకి బోయ సంఘ నాయకులు అన్నారు. నగరంలోని వెంకటనాయుడు ఫంక్షన్ హాల్లో వాల్మీకి బోయల కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ కోసం లక్ష మందితో సభ నిర్వహిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్ అమలు చేసి వాల్మీకి బోయలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు సంజీవ లక్ష్మీ, మంజునాథ్, మురళీ, రామకృష్ణ, అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సివిల్ సప్లయి డైరెక్టర్ మహేష్ నాయుడు, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తలారి కృష్ణ, బేతం కృష్ణుడు, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విద్యార్థినిపై అత్యాచారం చేసిన గ్యాంగ్‌ను కఠినంగా శిక్షించాలి..

**కోసిగి, నవంబరు 24, ప్రభాతవార్త :** వైజాగ్ న్యాయ విద్యార్థినిపై అత్యాచారం చేసిన కామాందుల గ్యాంగ్‌కు న్యాయ స్థానం కఠినంగా శిక్షించాలని ప్రముఖ న్యాయవాది జక్కనగేనివెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు..ఆయన కోసిగిలో ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ వైజాగ్ లా స్టూడెంట్‌పై గ్యాంగ్ రేప్‌ను న్యాయవాదులందరూ నిరసిస్తున్నామన్నారు.. న్యాయ విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించి న్యాయాన్నికాపాడాలన్నారు..న్యాయం కోసం పోరాటం చేసేందుకు విద్యను అభ్యసిస్తున్న లా స్టూడెంట్‌లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతనురక్షణ శాఖ తీసుకోవాలన్నారు.. ముఖ్యంగా ఈలాంటి కళాశాల్లో విద్యార్థినీల సమస్యలపై తరుచుగా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.. సినిమాల్లో, చరవాణిల్లో ఫేస్‌బుక్‌లలో అశ్లీలతను నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు..స్త్రీలపై దాడులను అరికట్టాలని దాడులకు పాల్పడేవారిని త్వరితగతిన శిక్షించేందుకు తగిన యంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయాలని కోరారు..న్యాయ విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యానికి ప్రతి న్యాయవాది ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు..

# అనుమతులు లేకుండా బస్టాండ్‌లోనే బిజినెస్..!

**మద్దికెర, నవంబరు 24, ప్రభాతవార్త**



ప్రయాణికుల సౌకర్యార్థం ఎంతోమంది దాతల సహాయ, సహకారాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ప్రయాణికుల కోసం బస్టాండ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అక్కడ బస్సులు నిలవవు..బస్టాండ్‌లో ప్రయాణికులు ఉండడం లేదు. అయితే ఓ వ్యక్తి బస్టాండ్‌ను హోటల్‌గా మార్చడం జరిగింది. మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వరరెడ్డి అప్పటి ప్రభుత్వం వారితో మాట్లాడి ప్రయాణికుల కోసం బస్టాండ్ కావాలని పట్టుబట్టి నిధులు తెప్పించుకుని తనవంతుగా ఆర్థిక సహాయం చేసి బస్టాండ్‌ను నిర్మించారు. అయితే ఆ బస్టాండ్ ప్రజలకు ఉపయోగకరంగా లేదు. దీంతో ఒక హోటల్ నిర్వాహకుడు ఆ బస్టాండ్‌లో భోజనం తయారీతో పాటు కట్టెలు ఇతర సామాగ్రి ఉండడంతో ప్రయాణికులు అక్కడ నిలబడడం లేదు..వాహనాలు కూడా అక్కడ నిలవడం లేదు..ఇదిలా ఉంటే ఆ బస్టాండ్‌ను కూల్చివేసి కాంప్లెక్స్ నిర్మిస్తే పలువురికి ఉపయోగకరంగా ఉండడంతో పాటు పంచాయతీకి ఆదాయం వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కరాటే పోటీల్లో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థుల ప్రభంజనం




**వెలుగోడు, నవంబర్ 24, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణానికి చెందిన లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి ప్రభంజనాన్ని సృష్టించారు. ప్రొద్దుటూరు నందు నిర్వహించబడిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తు పథకాలు సాధించారు. 80 కేజిల కేటగిరి నందు జస్వంత్‌రెడ్డి మొదటి స్థానం, ఎస్ ఇర్ఫాన్ 65 కేజిల కేటగిరి నందు రెండవస్థానం, ఎస్ విలియం కేరి 50 కేజిల కేటగిరి నందు మూడవ స్థానం, ఎస్ తేజస్ గౌడ్ 45 కేజీల కేటగిరి నందు మూడవ స్థానం సాధించారు. వీరంతా జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన మాస్టర్ జయచ ంద్రగౌడ్‌ను లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా.ఇమ్మానియేల్, ఏవో మేడం అప్పియ ప్రశాంత, అనిల్, నూరుల్ అమిన్, పి ఈ టిలు రవి, మాలిక్, సలీం మరియు ఉపాధ్యాయులు అభినందించారు. లిటిల్ ఏంజిల్స్ అకాడమి నందు శిక్షణ పొందిన డి పాల్ పాఠశాల విద్యార్థులు జడ్ సృజన్ కుమార్, సాయిచరణ్‌లు మొదటి స్థానాల్లో నిలిచారు.

# ఘనంగా ఎన్‌సీసీ డే వేడుకలు

– ఎన్‌సీసీ క్రమశిక్షణ నేర్పిస్తుంది – ఎన్‌సీసీ అధికారి అనిల్‌కుమార్

**ఆదోనిలీగల్, నవంబర్24, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో ఆదివారం 76వ ఎన్‌సీసీ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌సీసీ జీవితంలో క్రమశిక్షణ నేర్పిస్తుందని, సమాజంలో మనం ఎలా నడుచుకోవాలా విషయాన్ని నేర్పిస్తుందన్నారు. దీంతో విద్యార్థులు క్రమశిక్షణ మరియు దేశం పట్ల గౌరవాన్ని నేర్చుకుంటారని చెప్పారు. ఎన్‌సీసీ విద్యార్థులు నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకెళ్లాలన్నారు. ఎన్‌సీసీ డే సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్స్ బాయ్స్ 40 మంది పట్టణ వీధుల్లో భారత్ మాతాకి జై అని నినాదాలు చేస్తూ మున్సిపల్ గ్రౌండ్ నుంచి తిమ్మారెడ్డి బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎన్‌సీసీ డే సందర్భంగా బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. ట్యాంకు వద్ద ఉన్న చెత్తని తొలగించారు. క్యాడెట్ శివరామ్ మాట్లాడుతూ మన పరిసరాల్లో ఉన్న నీటి వనరులను కాపాడుకోవాలని కోరారు.

# కోర్టుగుడిలోని అయ్యప్ప స్వామికి ప్రత్యేక అలంకరణ..!

**ఆదోని అర్బన్, నవంబరు 24, ప్రభాతవార్త**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దీక్షలు కార్తీకమాసం కావడంతో అయ్యప్ప భక్తులు మాలలు ధరించి అయ్యప్ప మీద వారికి ఉన్న భక్తిని చాటుకుంటూ కఠిన దీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదోని పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న కోర్టు గుడిలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం అయ్యప్పస్వామి విగ్రహానికి గురుస్వామి బిచ్చల మోహన్ స్వామి ఆద్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు టైల్స్ శ్రీనివాసులు, జయరాం, శివస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష అంటే చాలా కఠిన దీక్ష అన్నారు. ఆ కఠినాన్ని ఇష్టంతో స్వామి మాల ధరించి నిత్యం ఉదయం సూర్యోదయం ముందు సాయంత్రం సూర్యాస్తమయం తరువాత సమయంలో చన్నీటి స్నానం చేసి ఎంతో భక్తిశ్రద్దలతో స్వామి వారిపై నమ్మకముంచి ఒక్కపూట భుజిస్తూ నిత్యం సమీపంలో ఉన్న గుడికి వెళ్లి స్వామి వారిని దర్శిస్తూ భజనలు చేస్తూ కఠిన బ్రహ్మచర్యం పాటిస్తూ భక్తిశ్రద్దలతో పూజిస్తే కోరిన కోరికలు తీర్చేదేవుడన్నారు. ఇప్పుడు కొంతమంది తెలియక 11రోజుల మాల ధరించి ఇరుముడి కట్టుకుని సన్నిధికి వెళుతున్నారని ఇలా చేయడం తప్పు అని తెలియజేశారు. అయ్యప్ప స్వామి దీక్షను తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా మండల కాలం మాల ధరించి స్వామి వారిని పూజించాలని వారు తెలియజేశారు. అలాగే కోర్టు గుడి ఆలయం నందు నవంబరు 5వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు స్వామి వారికి అభిషేకం, పూజా కార్యక్రమం సాయంత్రం సమయాన భజన కార్యక్రమం, పడిపూజ కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు కూడా జరుగుతుంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కృష్ణస్వామి, రామస్వామి, భాస్కర్‌స్వామి, జైరామ్ స్వామి, మణిస్వామి, తబల మోహన్‌స్వామి, చంద్రమోహన్ స్వామి, ఈరన్న స్వామి, పెద్దఎత్తున స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వం కార్యకర్తకు భరోసా..

:- మాజీ సర్పంచ్ మసాల శీను

**తుగ్గలి, నవంబరు 24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎల్లవేళల కార్యకర్తలకు అండగా ఉంటుందని, కార్యకర్త క్షేమమే పార్టీ ధ్యేయమని రాంకొండ మాజీ సర్పంచ్ మసాల శీను అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు టిడిపి పార్టీ సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మసాల శీను మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం అధిక సంఖ్యలో తమ గ్రామ పంచాయతీలో నమోదయ్యేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. టిడిపి కార్యకర్తలకు, ప్రజలకు పార్టీ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగిందన్నారు. పార్టీ సభ్యత్వం ద్వారా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసీం, ప్రసాద్, మోహన్, రంగస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అసంతృప్తి

**కర్నూలు విద్య, నవంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వున్న 11 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆశల ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిన నూతన ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు గడుస్తున్నప్పటికి 12వ పిఆర్సీ నియామకం, మధ్యంతర భృతి, డిఏలు పెండింగ్‌లో ఉన్న బకాయిల మంజూరు పట్ల ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు, పెన్షన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వెంటనే ఆర్థికపరమైన అంశాలపై నిర్ణయం తీసుకోవానలి ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రధాన కార్యదర్శి జనార్ధన్, రాష్ట్ర పూర్వపు కార్యదర్శి హెచ్ తిమ్మయ్యలు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు సుంకన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు సురేష్ అధ్యక్షతన కర్నూలు జిల్లా వార్షిక సమావేశం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నప్పటికి ఉద్యోగులకు సంబంధించి 12వ పిఆర్సీ నియామకం, మధ్యంతర భృతి, డిఏలు పాత బకాయిలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలని, ఉపాధ్యాయుల కొరతను పని సర్దుబాటు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాటు ద్వారా నియమించాలన్నారు. కారి ్మక, పెన్షనర్లు చెల్లించాల్సిన వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని జిఓ 117ను రద్దుచేయాలని, ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, కస్తూరిబా ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు ముర్తుజా వలి, ఉస్మాన్, గోవింద్, ఆనంద్, నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రస్తా స్థలాల ఆక్రమణలతో ప్రజల ఇబ్బందులు



**కోడుమూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** కోడుమూరు 1వ వార్డుల్లో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం దగ్గర పంచాయతీ రస్తా స్థలాలను ఆక్రమణలకు గురి చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. 154,157 సర్వే నెంబర్ల కింద గతంలో ప్రభుత్వం పేదలకిచ్చిన ఇళ్ల స్థలాల్లో 30 అడుగుల రస్తా స్థలాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ రస్తాలను కొంత మంది ఆక్రమించి రస్తాలను ఇరుకున చేయడంతో ఈ మార్గం నుంచి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెలెత్తుతున్నాయి. ఈ విషయంపై కాలనీ ప్రజలు స్థానిక పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ సమస్య గురించి గత 2009 నుంచి ఇప్పటి వరకు ఉన్న పాలక వర్గాల దృష్టికి తెచ్చినా కాలనీ ప్రజల గోడును ఆలకించడం లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ రస్తా స్థలాలల్లో 10 అడుగుల మేరకు ఆక్రమణలకు గురి చేస్తే ఈ రహదారిలో మురికీ కాల్వలు, సి.సి రోడ్లు నిర్మాణాలు చేపడితే ఈ రహదారి కుదించుకు పోవడమే గాక ఈ మార్గాన వెళ్లే వారికి ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని అందుకే పంచాయతీ రస్తా స్థలాలను ఆక్రమణకు గురి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టన వారి స్థలాలపై సర్వే చేయించి ఆక్రమణలను తొలగించాలని కాలనీ ప్రజలు పంచాయతీ పాలకవర్గాన్ని కోరుతున్నారు.

# అత్యంత భక్తి శ్రద్దలతో అయ్యప్పస్వామి మెట్లపూజ



**నందికొట్కూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని జమ్మిచెట్టు వద్ద అత్యంత భక్తి శ్రద్దలతో అయ్యప్పస్వామి మాలదారులు పడిపూజ, మెట్ల పూజ ఘనంగా నిర్వహించారు, ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనజ భోజన కార్యక్రమంలో భాగంగా అయ్యప్పస్వామి మాలదారులు గురుస్వాములు రాముడుస్వామి, ప్రభాకర్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి దీక్ష యొక్క విశిష్టతను వివరించి అనంతరం బిక్ష కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాధారులు, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులు శ్రీకాంత్, చింతా విజ్జి, అలువాల బాలయ్య, బి.శ్రీధర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యధేచ్చగా కొనసాగుతున్న గరుసుమట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి..!

**ఆదోని అర్బన్, నవంబరు 24, ప్రభాతవార్త**



ఆదోనిలో యధేచ్చగా కొనసాగుతున్న గరుసు మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ముందు నుంచే కూటమి పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచిన ఓ పత్రికలో కూటమిలోని కొందరు నాయకులు చేస్తున్న అక్రమ మట్టి దందాలకు వ్యతిరేకంగా వార్త రావడం ఆదోనిలో మట్టి మాఫియా విశృంఖలతను తెలియజేస్తుందన్నారు. మైనింగ్ గడువు ముగిసి 20రోజులు గడిచినా యధేచ్చగా తవ్వకాలు కొనసాగిస్తూ ఉండడం చూస్తుంటే ఈ మట్టి మాఫియాకు ప్రభుత్వం, చట్టాలు అంటే లెక్కలేనట్లుందన్నారు. కావున అవినీతిని సహించను అని పలికే ఎమ్మెల్యే పార్థసారథి ఈ మట్టిమాఫియాపై కేసులు నమోదు చేసి వారు వాడిన లారీలు, ప్రొక్లైన్లు ఇతర వాహనాలు స్వాధీనం చేసుకుని తమ నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. లేనిచో మట్టి మాఫియాకు ఎమ్మెల్యే సంపూర్ణమైన భరోసా ఇస్తున్నట్లు భావించాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వానికి తలవంపు తెచ్చేవిధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన సేవాసమితి



**నందికొట్కూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని సాయిబాబ పేటకు చెందిన శ్రీలం రమణ, లావణ్యల కుమారుడు 2024 నీట్ పరీక్ష ఫలితాల్లో 601 మార్కులు సాధించి అనంతపురం యూనివర్శిటి నందు సాధించిన విక్రమ్ ను శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఎస్.వి.ఎస్.ఫంక్షన్ హాలులో వీర క్షత్రియ వంశస్తులు ఏర్పాటు చేసిన వన భోజన కార్యక్రమంలో విక్రమ్‌ను సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే ఉన్నత స్థానంలో ఉండి సమాజానికి సేవ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు రామకృష్ణ, దేశెట్టి శ్రీనువాసులు, కౌన్సిలర్ దేశెట్టి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే టిడిపి ధ్యేయం

:- సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్

**తుగ్గలి, నవంబరు 24, ప్రభాతవార్త**



గ్రామాల అభివృద్దే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు ఆ గ్రామ సర్పంచ్ చౌడప్ప ఆద్వర్యంలో ఉపాధి హామీ నిధులతో బిసి కాలనీలో సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్ మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ గత ఎన్నికల్లో బొందిమడుగుల గ్రామప్రజలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిసిరోడ్డు నిర్మాణం వేయిస్తామని మాట ఇవ్వడం జరిగిందని అయితే రూ.9లక్షల ఉపాధి హామీ నిధులతో సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే బొందిమడుగుల-మారెళ్లకు వెళ్లే మార్గం గుండా చెరువు వద్ద అధిక వర్షాలకు కూలిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్మించలేక విస్మరించిందన్నారు. ఆ బ్రిడ్జి పనులను కూడా ఎమ్మెల్యే సహకారంతో నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని తమ ప్రభుత్వం నమ్ముతుందని దీనిలో భాగంగా పల్లెలకు మహార్దశ తీసుకురానుందని అన్నారు. ఈ కార ్యక్రమంలో డిఈ శేషయ్య, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శంకర్, వర్క్ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు వీరేంద్ర, కాసీం, వడ్డే వెంకటేష్, హుస్సేన్, సుదర్శన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానానికి రూ.3.16లక్షల విరాళం

**బనగానపల్లె, నవంబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి వెంకటేశ్వర మైన్స్ అండ్ మినరల్స్ యాజమాన్యం ఎ.వి.సుబ్బారెడ్డి రూ.3.16లక్షల విరాళ చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఆదివారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏ.వి.సుబ్బారెడ్డి మంత్రి బీసీని కలిసి విరాళాన్ని అందజేయడం సంతోషంగా ఉందని దాత తెలిపారు. యాగంటిపల్లె గ్రామంలో నిర్మించ తలపెట్టిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందని శ్రీ చౌడేశ్వరిదేవి ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆయన కోరుకున్నారు.

IN THE COURT OF THE CHIEF JUDGE: CITY CIVIL COURT, AT HYDERABAD
A.S. No. 235 OF 2023
Between:
M/s. Fantoosh India
Rep by its Managing Partner,
Mr. Sailesh Srivastava.
...Petitioner/Appellant/Plaintiff
And
M/s. Frizbee Rep. by its Proprietor Abdul Salam Shaik AND OTHERS
...Respondents/Defendants
To,
1. M/s. Frizbee Rep. by its Proprietor Abdul Salam Shaik, Situated at Shop No. 13/412 & 413, Muni Rao Street, CuddapahTown, CUDDAPAH District. A.P.
Also at
2. Abdul Salam Shaik, R/o Flat No. 501, Sai KripaApts, Ashok Nagar, Kurnool, A.P.
3. Abdul Salam Shaik, Proprietor of M/s. VIRUS, Situated at Shop No. 40-321-59, B.A. Arcade, Opp Bajaj Service Centre, Abdullah Khan Estate, Kurnool. A.P.
Whereas the above named petitioner/APPEALLANT filed in A.S No.235 of 2024 against the Judgment and Decree passed in O.S. No. 867 of 2013 on the file of XVIII Senior Civil Judge, Citi Civil Court, Hyderabad. The said Appeal is posted to 3-12-2024. That you are hereby directed to appear before the said court at 10:30 am, If you failed to appear on that day either in person or through Advocate, the matter will be heard ex-parte.
// BY ORDER OF THE COURT //
AJAY KUMAR
Advocate
R/o Flat No.2-F, IInd floor, D.No.4-1-1233, Subhodaya, Apt., Boggulkunta, Hyderabad-01.
(M) 9493978813.

# ఆయకట్టు రోడ్లు లేక రైతుల ఇక్కట్లు.. పట్టించుకోని అధికారులు



పగిడ్యాల,నవంబరు 24, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తుంది. అదేవిధంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద ప్రజల సౌకర్యార్థం రోడ్లు వేస్తున్నారు. అయితే ఆయకట్టురోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం శోచనీయం. మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిడ్యాల, సంకిరేణిపల్లె, బీరవోలు, ప్రాతకోట, గణపురం, లక్ష్మాపురం, రైతువారిపల్లె గ్రామాల్లో పంటపొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్లు లేక ఆయాగ్రామాలకు చెందిన రైతుల కష్టాలు వర్షాకాలంలో వర్ణనాతీతం. సమాజానికి వెన్నెముక అన్నదాతైన రైతులు పొలాల్లో పండించిన పంటలను ఇళ్లకు తరలించేందుకు ఆయకట్టు రోడ్లు సరిగాలేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అందుకు నిదర్శనం పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట, గణపురం గ్రామాల సమీపంలోని ఆయకట్టు రోడ్డులు. గ్రామంలో శ్రైశైలం నీటిముంపుకు గురికావడంతో గ్రామాలను 1981లో పునఃనిర్మాణం చేపట్టారు. నాటి నుండి నేటివరకు ఆయకట్టు రోడ్ల మరమత్తుకు నోచుకోవడంలేదు. దీంతో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో రైతులు సతమతమైపోతున్నారు. ఆయకట్టు రోడ్ల మరమత్తుకు నోచుకోకపోవడం విడ్డూరం. వర్షాకాలంలో రోడ్లపై పొలానుంచి వచ్చే వరద నీరు ప్రవహించడంతో పడమర ప్రాతకోటలో పొలాలకు నీరు అందించే పంటకాలువలా తయారైంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొలాల నుంచి పండించిన పంటను తరలించేందుకు నానాయాతన పడుతున్నారు. ఎద్దుల బండ్లు బురదలో ఇరుక్కుపోవడంతో పాటు పలుమార్లు బోల్తాపడటంతో చేతికొచ్చిన వరిధాన్యం నేలపాలు అవుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఆయకట్టు రోడ్లులేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సమస్యను పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలోకి వచ్చే సమయంలో ఆయకట్టు రోడ్లు కళ్లకు కట్టినట్లు కనిపించినా పట్టించుకోకపోవడం పట్ల నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఆయకట్టు రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# వాల్మీకులు ఆర్థికంగా.. ఎదగాలి..!

**- టిడిపి మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ**



ఆదోని,నవంబరు 24,ప్రభాతవార్త
బిసి వాల్మీకులు ఆర్థికంగా ఎదగాలని టిడిపి మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలో వాల్మీకి వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మధుసూదన్,మున్సిపల్ చైర్మన్ శాంత,మాజీ ఎంపిపి బడాయి పంపాపతి,మాజీ జడ్పిటిసి తిక్కన్నలు హాజరయ్యారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా వాల్మీకి ప్రతి బిడ్డ ఆర్థికంగా ఎదగాలని, ఎస్టి సాధన సాధించుకునేందుకు ఐకమత్యంగా పోరాడాలని ఎస్టి సాధన సాధించుకుంటే విద్య తదితర సంక్షేమ పథకాలను పొందవచ్చన్నారు. సాయి భారతి ప్రిన్సిపల్ దుర్గేష్ మాట్లాడుతూ వాల్మీకి కుటుంబంలో ఎవరైనా తల్లిదండ్రులు లేకున్న విద్యార్థి,విద్యార్థులు ఉంటే పదవ తరగతి వరకు తానే చదివిస్తానని అలాంటి వారు ఎవరైనా మన బంధువుల్లో కానీ ఎక్కడైనా ఉంటే వారి పేర్లను స్కూల్‌లో పేరు నమోదు చేస్తే వారి చదువుతో పాటు విద్యార్థుల యొక్క ఖర్చులను కూడా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



నంద్యాల హాస్పటల్,నవంబర్ 24, ప్రభాతవార్త:
ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అందులో భాగంగానే ఆపదలో ఉన్న కుటుంబాలకు సి,యం.రిలీఫ్ ఫండ్ కొండంత అండ అని దీనిని సది వినియోగం చేసుకోవాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మార్కెడ్ సభ్యులు తులసిరెడ్డి తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 16 మందికి మంజూరు అయిన రూ.12 లక్షల 30 వేల చెక్కులను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ ఆదేశాల మేరకు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కష్టాల్లో ఉన్న ఉన్న కుటుంబాలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటికి పెద్ద కొడుకులా ఒక ఆర్థిక భరోసా కల్పిస్తూ నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి,మిద్దె హుశేని, కామిని మల్లికార్జున, కృపాకర్, మంజుల, సుబ్బరాయుడు, షేక్‌మున్నా, సాయిరాం, నాగరత్నమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్‌టిలో చేర్పించేవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేస్తాం..!

**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,ఏపివిబిఎస్ రాష్ట్ర నాయకులు బోయ క్రాంతినాయుడు**




ఆలూరు,నవంబరు 24,ప్రభాతవార్త
వాల్మీకులను ఎస్‌టిలో చేర్పించేవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేస్తామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,ఏపివిబిఎస్ రాష్ట్ర నాయకులు బోయ క్రాంతినాయుడు,కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆద్వర్యంలో ఆలూరు బెళ్ళిగుండ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు కార్తీకమాస వన భోజన మహోత్సవ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,ఏపివిబిఎస్ రాష్ట్ర నాయకులు బోయ క్రాంతినాయుడు,కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్‌లు మాట్లాడుతూ వాల్మీకులు ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా ప్రతిఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. వాల్మీకి వనభోజన కార్యక్రమానికి విజయవంతం చేయడానికి కృషి చేసిన వాల్మీకి సోదరులందరికి ఏపివిబిఎస్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు ఎమ్మిగనూరు,ఆదోని మండలాలు,అనంతపురం, నంద్యాల జిల్లాల నుంచి వాల్మీకి నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ మారయ్య,ఆలూరు కోకన్వీనర్ వీరేష్,ఆలూరు తాలుక అధ్యక్షుడు నాగేష్,యూత్‌వింగ్ అధ్యక్షుడు హులేబీడు వీరేష్,హాలహర్వి మండల గౌరవ అధ్యక్షులు నరసప్ప,రాష్ట్ర నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గూళ్యం అంబన్న,విలేకరి రాజేష్,హులేబీడు కేశవ,సూరి,వరుణ్,అరికెర తిక్కస్వామి,సీనియర్ నాయకులు అర్థగేరి శీనప్ప,కురువల్లి ఈరన్న,శిరిగాపురం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ రంజిత్ భాష కు ఐఏఎస్ అసోసియేషన్ లో కీలక పదవి

**: ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జాయింట్ సెక్రటరీ గా ఎంపిక**



కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :
ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జాయింట్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిక అయ్యారు.. ఆదివారం నిర్వహించిన స్పెషల్ జనరల్ బాడీ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కొత్త ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటుకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా కమిటీ జాయింట్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపికైనట్లు ప్రకటించారు. దీంతో జిల్లాలోని అధికారులు ప్రజలు కలెక్టర్ రంజిత్ భాషను అభినందిస్తున్నారు అంతేకాక పనితీరుతో ఇలాంటి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అంటున్నారు

# ఆహ్లాదకర వాతావరణంలో బలిజ సంఘం వనభోజనాలు

కర్నూలు విద్య, నవంబర్ 24, ప్రభాతవార్తః
కర్నూలు నగర బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆహ్లాదకర వాతావరణంలో ఆటపాటలతో వైభవంగా వనభోజన కార్యక్రమం జరిగింది. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనక ఉన్న విజ్ఞానపీఠంలో జరిగిన కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న బలిజ సంఘ ప్రముఖలతో పాటు బలిజ కులస్థులు భారీ సంఖ్యలో హాజరై వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా బలిజ కుల ప్రముఖులు ఆడ్వకేట్ రామచంద్రరావు, పత్తి ఓబుల య్యలు మాట్లాడుతూ బలిజ కులస్థులు ఐక్యంగా ఈకార్య క్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇదే ఐక్యతను ఇలాగే కొనసాగిస్తే రాజ్యాధికారం దానంతట అదేవస్తుంద న్నారు. కుల సంఘాల ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాల ఏర్పాటు చేయడం వల్ల ఒకరి గురించి ఒకరికి తెలిసి ఒకరికి ఇంకొకరు సహాయ సహాకారాలు అందించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉన్నతస్థాయిలో ఉన్న సంగీయులు సాటి కులస్థులు ఏ అవసరార్థం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. వనభోజన కార్యక్రమానికి వచ్చినటువంటి ప్రముఖులకు సన్మానాలు నిర్వహించారు. వనభోజన సందర్భంగా ఏర్పాటు చేసిన బ్లడ్ డోనేషన్ క్యాంపుకు మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో బలిజ సంఘ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రవిలతో పాటు నాయకులు అర్జా రామకృష్ణా, డా.వై సత్యనారాయణ, డా.కులాయప్ప, చింతపల్లి శ్రీకాంత్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసిన గిరిజన.. కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్



అవుకు, నవంబర్24, ప్రభాతవార్త:
బనగానపల్లెలోని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కార్యాలయం నందు రాష్ట్రంలో నూతనంగా విడుదల చేసినటువంటి నామినెటెడ్ పోస్టుల్లో తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ కుమారుడు అరుణ్ కుమార్ నాయక్ గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కూటమి ప్రభుత్వం ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు విడుదల చేసిన నామినెటెడ్ పదవుల్లో అత్యంత చిన్న వయస్సులో ఈ అవకాశం అరుణ్ నాయక్‌కు దక్కిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో మొదటి నామినెటెడ్ పదవి కూడా అతనికే వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి యొక్క ఆర్థిక పురోగతిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధికార ప్రతినిధి వెంకటరాముడు నాయక్ మరియు అవుకు పట్టణ నాయకులు, జిల్లా గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మట్కా నిర్వాహకులు అరెస్టు రూ 2లక్షలు స్వాదీనం

నంద్యాల నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల జిల్లా యస్‌పి అదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణలో బాంగా మట్కా జూదము మొదలగు నియంత్రణ చేసే కార్యక్రమంలో బాంగా మట్కా నిర్వహిస్తున్న వారిపై సిసియస్ పోలీసలు దాడులు చేసి 6మందిని అరెపస్టు చేసి వారి వద్ద నుండి రూ 2లక్షలు స్వాదీనము చేసుకున్నారు. నంద్యాల పట్టణఫంలోని 3వ పట్టణ పరిదిలోని రాబడిన సమాచారము మేరకు సిసియస్ ఇస్పెక్టరు సురేస్‌మేదవ పట్టణ సిఐ సూర్యమౌళి మరియువారి సిబ్బంది హోడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం ,ఏసుదాసు రమణరాజు,కానిస్టేబుల్‌మాలిక ,మద్దిలేటి, వెంకటేశ్వర్లు శివన్న, గాంధీ, వేణుల సహాయంతో ముద్దాలయిలను అరెస్టుచేశారకు వారి వద్దనుండి రూ 200000లక్షలు స్వాదీనము చేసుకున్నారు. ముద్దాయిలు పశువులు శ్రీనివాసులు, నందిపాటి బైరామల్ వీది చిన్నరామయ్య నుండి రూ 20000, కోట శ్రీనివాసరెడ్డిగాజులపల్లె గ్రామం మహానంది మండలం నుండి రూ 10000,దూదేకుల బాషా తిగమ్మపురం నుండి రూ 400000, పీచిక హనుమంతు హరిజనపేట నుండి రూ 20000, దూదేకుల రహిమాన్ కర్నూల్ నుండి రూ 80000 స్వాదీనము చేసుకున్నట్టు చెప్పారు.



# విద్యార్థులే.. వంట మనుషులా..!?

- ఆలూరు గిరిజన బాలికల హాస్టల్‌లో అధ్వాన్న పరిస్థితులు
- పిల్లలే వంట మనుషులు.. నిర్లక్ష్యంగా వార్డెన్ తీరు
- పొద్దున్నే లేవాలి వంట పనుల్లో సహాయం చేయాలి
- హాస్టల్ వంట చేస్తే తప్పా మీ ఇంట్లో వంట చేయరా.. అంటున్న వార్డెన్




ఆలూరు రూరల్, నవంబర్24, ప్రభాతవార్త:
ఆలూరు పట్టణంలో గిరిజన బాలికల పాఠశాలలో అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయి. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన హాస్టల్ విద్యార్థులు వంట మనుషుల అవతారమెత్తారు. తమకు కావాల్సిన ఆహారాన్ని తామే వండుకుంటూ అధ్వాన్న పరిస్థితుల మధ్య వసతి పొందుతున్నారు. విద్యార్థుల బాగోగులు చూడాల్సిన వార్డెన్ సైతం పనిచేయాల్సిందే లేదంటే వస్తులు ఉండాల్సి వస్తుందంటూ విద్యార్థినిలతో ఈ పనులు చేయిస్తున్నారు. అదేంటని ప్రశ్నిస్తే హాస్టల్ కూడా ఇల్లు లాంటిదేనని హాస్టల్‌లో పనిచేస్తే తప్పేంటని వార్డెన్ షాషానూర్ తిరిగి ప్రశ్నిస్తున్న తీరు చర్చానీయాంశంగా మారింది. ఆలూరు గిరిజన బాలికల హాస్టల్‌లో 3వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వసతి పొందుతున్నారు. సుమారు 400 మంది బాలికలు ఈ హాస్టల్‌లో వసతి పొందుతున్నారు. ఈ హాస్టల్‌లో విద్యార్థుల మంచి చెడు చూడటానికి వార్డెన్‌తోపాటు వంట చేయడానికి ముగ్గురు వంట మనుషులను కూడా ఉన్నతాధికారులు నియమించారు. ప్రతి నెల హాస్టల్‌కు నిత్యవసర వస్తువులు సప్లయ్ చేస్తూ ఏ లోటు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు కూడా క్లియర్ చేస్తున్నారు. అన్ని సక్రమంగా ఉన్నప్పటికి ఆలూరు గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ నిర్వాకం పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్ వార్డెన్ ఆదేశాలతో అక్కడ పనిచేస్తున్న వంట మనుషులు విద్యార్థినిలను ఉదయాన్నే లేపి వారిచేత కాయగూరలు తరిగించడం లాంటి పనులు చేయిస్తున్నారు. అదేకాకుండా ప్రతి ఆదివారం వచ్చిందంటే పిల్లలచేత 500 నుండి 1000 చపాతీలు దాకా తయారు చేయిస్తున్నారు. ప్రతి రోజు ఒక్కొక్క తరగతికి చెందిన విద్యార్థులు ఈ పనులు చేయాలి. ఇది హాస్టల్ వార్డెన్ ఆదేశాలంటూ అక్కడ వసతి పొందుతున్న విద్యార్థినిలు చెబుతున్నారు. హాస్టల్ వార్డెన్ తాము ఈ పనులు చేయాలని చెబుతున్నారని ప్రతి రోజు ఒక్కొక్క తరగతికి చెందిన విద్యార్థులను వంట మనుషులకు సహాయంగా ఉండాలని హాస్టల్ వార్డెన్ చెప్పినట్లు అందుకే ఈ పనులు చేస్తున్నట్లు విద్యార్థినిలు వాపోతున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే విద్యార్థినిలు వంట మనుషులకు సహాయం చేయకపోతే వారిని సూటిపోటీ మాటలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పిల్లలకు ఆహారం వడ్డించడం ఆలస్యమైతే ఆ నెపాన్ని పిల్లల పైకి నెట్టేస్తున్నారు. ప్రశ్నించేవారు లేకపోవడంతో హాస్టల్ వార్డెన్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇదే విషయం పై హాస్టల్ వార్డెన్‌ను ప్రభాత వార్త వివరణ కోరడంతో హాస్టల్ విద్యార్థినిలు వంట చేస్తే తప్పేంటని వార్డెన్ అహంకార పూరితంగా మాట్లాడారు. హాస్టల్ కూడా ఇల్లు లాంటిదేనని విద్యార్థినిలు ఇంట్లో పనిచేసుకోరా అంటూ ఎదురు ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎందుకు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే ఆలూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ముగ్గురు వంట మనుషులు చాలా కాలంగా పనిచేస్తున్నారు మరో ఇద్దరి సిబ్బందిని కేటాయించాలని వంట మనుషులు డిమాండ్ చేస్తున్నారు. కాని వార్డెన్ మాత్రం ఆ లోటును పిల్లలచేత భర్తీ చేయిస్తున్నారు. పని భారం అధికమైనప్పుడు ఉన్నతాధికారులతో మాట్లాడి అదనపు సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలి కాని పిల్లల చేత పని చేయించడం ఏంటని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్ మెనూ కూడా సరిగా పాటించడంలేదు. హాస్టల్‌కు పంపుతున్న సరుకులను సిబ్బంది బయట అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పిల్లలకు గుడ్లు ఇవ్వాల్సిన రోజు ఇవ్వకపోగా అదేంటని ప్రశ్నిస్తే తమకు కాంట్రాక్టర్ సప్లయ్ చేయలేదని తప్పించుకుంటున్నారు. తీరా కాంట్రాక్టర్‌ను సంప్రదిస్తే హాస్టల్‌కు అవసరమైన సరుకులను ఎప్పుడో చేరవేశామని చెబుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఆలూరు గిరిజన బాలికల హాస్టల్ మరియు పాఠశాల పై దృష్టిసారించాలని విద్యార్థిని తండ్రి అంబ్రేష్ నాయక్ కోరుతున్నారు. హాస్టల్‌లో పిల్లలచేత వంట పనులు చేయించడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు. పిల్లలచేత వంట చేయిస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థుల నుండి అదిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు



నంద్యాల, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి
జిల్లాలో అన్ని జూనియర్ కాలేజి డిగ్రీ కాలేజిలు ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగు, మెడికల్ కాలేజిలు మరియు ఇతర వృత్తి విద్యాకోర్సు కళాశాల యందు విద్యార్థుల నుండి అదిక ఫీజులు వసలూ చేస్తే కఠిన చక్యలు తీసుకుంటామని జిల్లా కటెక్టరు రాజకుమారి అదివారము ఒంక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు రుసుములుచెల ఇంలచేదనే కారణంలోహాల్‌టికెట్టుజారీ చేయక పోయినా ఒరిజనల ధృవీకరణ పత్రాలు ఇవ్వక పోయిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్ఞానభూమి పోర్టల్లో దరఖాస్తులు చేసుక్ను ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంటు మెస్ చార్జీలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని కలెక్టరు వివరించారు. హాల్ టికెట్టు ఇవ్వక పోయినా దృవపత్రాలు జారీ చేయక పోయినా కలెక్టరు కార్యాలయములోని కమాండ్ కంట్రోల కోర్డినేషన్ సెంటరు పోన్ సెండబర్లకు (0814-293908) పోన్ చేసి పిర్యాదు చేయవచ్చుని కలెక్టరు ప్రకటనలో తెలిపారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

కర్నూలు మున్సిపల్, నవంబర్ 24, ప్రభాతవార్తః
నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. నగర ప్రజల తమ కాలనీల్లో ఏమైనా స్థానిక సమస్యలుంటే ఫిర్యాదు చేయగలరని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆర్జీ ఆధార్ కార్డు తీసుకువచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అన్నివిభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# కాలువలు లేక.. కష్టాలు..!





కొత్తపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్తః
మండలంలోని ముసలిమడుగు గ్రామంలో సంగమేశ్వరం ఎత్తిపోతల పథకం నుంచి ముసలిమడుగు, పెద్ద గుమ్మడాపురం, ఎర్రమఠం, సింగరాజుపల్లి, పాతమడుగుల కపిలేశ్వరం, శివపురం గ్రామాల్లో 3500 ఎకరాలకు నీరు అందించాల్సిన ఉంది కానీ కాలువలు లేక 1000 ఎకరాలకు కూడ సక్రమంగా నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలం నీటి తొట్టి ఉన్నా పొలానికి కూడ ఆయిల్ ఇంజన్‌తో నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు ఆయిల్ ఇంజన్‌తో నీరు పెట్టుకోవడానికి ఇంజిన్ బాడుగ రూ.1000లు, డీజిల్ రూ.1000లు, దురాన్ని బట్టి పైపుల బాడుగ పడుతుందని దీంతో ఎకరాకు రూ.2500 నుండి రూ.3,000ల వరకు ఖర్చు అవుతుందని ఆవేదన చెందుతున్నారు. ఇష్టానుసారంగా నీటి తొట్టెలు ఏర్పాటు చేసి కాలువలు లేకుండా చేయడంతో సాగునీరు అందడం లేదని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# నేడు పిజిఆర్‌యస్ ద్వారా వినతుల స్వీకరణ

నంద్యాల, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి
ఈనెల 24న తేది సోమవారము నంద్యాలపట్టణం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్‌హాలులో ప్రజా పిర్యాదుల పరిస్కారవేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటలో తెలిపారు. ప్రజా సమస్యల పరిసాక్రానికి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవెన్సు రెడ్రెసల్ సిస్టం కార్యక్రమానికి ఈ నెల 25వ తేదిన ఉదయం 9.30గంటలకు జిల్లా అదికారులందరూ హాజరు కావాలని కలెక్టరు తెలిపారు.జిల్లా కేంద్రముతో పాటు మండల నియోజక వర్గ, డివిజన్ కేంద్రాలో ఈ ప్రజా పిర్యాదుల కార్యక్రమం నిర్వహించడము జరుగుతుందని చెప్పారు.

